విషయము నెం.212 రి.క.సంఖ్య 5574/91/ఇ.మీ.II

కేంద్ర నేరపరిశోధన ఆఫీసరు, విజయవాడ వారు వారి ఆఫీసు కట్టుకొనుటకు గాను ఉడా లేఅవుట్లలో ఎక్కడైనా స్థలమును కేటాయించవలసినదిగా కోరడమైనది. వారి అభ్యర్థన మేరకు ముష్టులవానిపాలెం లేఅవుటులో గల 1800 చ.గజముల భూమిని గజము ఒక్కింటికి రూ.1200/- చొప్పున వారికి అమ్మ చూపితిమి. కాని కేంద్ర నేరపరిశోధన ఆఫీసరు వారు కేవలము 1,000 చ.గజముల భూమి మాత్రము చాలునని తెలియజేయడమైనది. ఇప్పుడు సెక్టరు-2 ముష్టులవానిపాలెంలో 800 చ.గజముల భూమిని కేటాయించుటకు ప్రతిపాదింపబడినది. ఈ సందర్భముగా తెలియజేయునది ఏమనగా సెక్టరు-2 ముష్టులవానిపాలెంలో 4200 చ.గజముల స్థలము కలదు. ఇందు 2000 చ.గజముల స్థలము సూపరిండెంటు ఆఫ్ పోస్టు ఆఫీసు వారికి వారి యొక్క ఆఫీసు భవనములు వారి సిబ్బందినివాస గృహములు కట్టుకొనుటకు గాను కేటాయించబడినది. ఇందులో ఇంకను 2200 చ.గజముల స్థలము కేటాయింపు చేయుటకు గలదు. అందులో 800 చ.గజముల స్థలమును కేంద్ర నేర పరిశోదన ఆఫీసరు విజయవాడ వారికి వారి యొక్క కార్యాలయము భవనములు నిర్మించుకొనుటకుగాను కేటాయించవలసినదిగా కోరడమైనది. ముష్టులవానిపాలెంలో ఈ మధ్య ఉడా వారు నిర్ణయించిన వేలములో చ.గజము ఒక్కింటికి రూ.800/- నుండి రూ.1,500/-ల వరకు అమ్ముటకు ఉడా వారు ఆమోదమును తెలిపి యున్నారు.

అందువలన సెక్టరు-2 ముష్టులవానిపాలెంలో గల 800 చ.గజముల స్థలమును కేంద్ర నేరపరిశోధన కేంద్రము, విజయవాడ వారికి వారి కార్యాలయపు భవనములు నిర్మించుకొనుటకుగాను చ.గజము ఒక్కింటికి రూ.1200/- చొప్పున కేటాయించుటకు ప్రతిపాదింప బడినది.

పై విషయమును ఉడా బోర్డు ఆమోదమునకు కోరడమైనది.

212 ఆమోదించడమైనది.